# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 22.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:60

www.vishalabharati.com


## టీబీ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్..

- రాష్ట్రంలో 26 మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్
- 2025 నాటికి పూర్తి నిర్మూలనే లక్ష్యం
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
టీబీ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. దేశంలో 2025 నాటికి టీబీని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యానికి, తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో టీబీ నిర్మూలనకు కేంద్ర ఆరోగ్యశాఖ సూచించిన అన్ని రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో

..మిగతా 7 లో

# రాజీనామాకు రెడీ..

# అసెంబ్లీలో సవాళ్లు.. ప్రతిసవాళ్లు

## కేసీఆర్ కట్టింది.. కాళేశ్వరం కాదు కూలేశ్వరం



- రాజీనామాకు రెడీ..
- నల్లగొండ జిల్లాలో ఒక్క ఎకరాకు నీళ్లియ్యలే
- దమ్ముంటే నిరూపించండి.. నేను రాజీనామా చేస్తా
- నల్లగొండ జిల్లా ప్రజలను చంపేస్తారా..? చంపేయండి
- రాష్ట్రం వచ్చాక నష్టపోయిన జిల్లా నల్లగొండ
- బావాబామ్మర్దులకు మా జిల్లాపై కోపం ఎందుకు..?
- మూసీని సరిచేస్తామంటే అడ్డుపడుతున్నారు
- సిరిసిల్లకు పోదామా.. ఏ ఇంటికి నీళ్లిచ్చారో తెలుస్తుంది
- కేటీఆర్, హరీష్‌రావుకు మంత్రి కోమటిరెడ్డి సవాల్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదని కూలేశ్వరం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో ప్రజలను అడుగుదామని.. హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని మంత్రి సవాల్ విసిరారు. మాజీ మంత్రి హరీష్ రావు ఏం మాట్లాడుతున్నారని... నాగార్జున సాగర్ కేసీఆర్ కట్టారా.. వాళ్ల నాన్న కట్టిండా అని నిలదీశారు. తెలంగాణ అసెంబ్లీ,

..మిగతా 2 లో

## 100 శాతం రుణమాఫీ కాలే.. నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా

- కొండారెడ్డి పల్లి, పాలేరు ఎక్కడికైనా వెళ్దాం
- 100 శాతం అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- 24 గంటల కరెంట్ శుద్ధ అబద్ధం
- ఎక్కడ ఇస్తున్నారో చూపిస్తే మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తం
- రైతుబంధుపై సమగ్ర చర్చ జరగాల్సిందే..
- ఒక పంటకు ఇస్తారో.. రెండు పంటలకు ఇస్తారో చెప్పాలి
- రైతుబంధు వల్లే సాగు విస్తీర్ణం పెరిగింది
- సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సవాల్ విసిరారు. రుణమాఫీ వందశాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే తాను స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయడంతో పాటు రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. అలాగే 24 గంటలు కరెంటు ఇస్తున్నట్లు చూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా

..మిగతా 3 లో

## వేరే దేశంలో అయితే.. కేసీఆర్‌ను ఉరితీసేవాళ్లు..

- అబద్ధాల సంఘం అధ్యక్షుడు కేసీఆర్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- 7 లక్షల 22 వేల కోట్ల అప్పు చేశారు
- లక్ష కోట్లతో కూళేశ్వరం కట్టారు
- అప్పులు లేకుంటే అద్భుతాలు చేసేవాళ్లం
- రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?
- పదేళ్లలో చేయలేని రుణమాఫీ.. ఏడాదిలో చేశాం
- క్రూర మృగాలనైనా బంధించే శక్తి మా సభ్యులకుంది
- విధ్వంసకారుల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు
- బీఆర్ఎస్ నేతలపై అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 11.50 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంత పెద్ద ఆర్థిక నేరం ఇతర దేశాల్లో చేసుంటే ఉరితీసేవారని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చలో భాగంగా బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నేతలు దొంగలకు సంచులు మోసేవాళ్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలా? వద్దా?.. ఆర్థిక ఉగ్రవాదులను ఇంకెంతకాలం భరించాలి అని అన్నారు. బీఆర్ఎస్‌లో వెనుక కూర్చున్న కొందరు నేతలు తనకు కావాల్సిన వాళ్లే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయకుండా నల్గొండకు ద్రోహం చేశారని.. బీఆర్ఎస్ నేతలు నల్గొండ జిల్లాకు వస్తారా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రభుత్వం నడిపిన వారు ఎంత బాధ్యతగా ఉండాలి... అలాంటిది ఏడాది కాకుండానే తమపై విమర్శలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రూర మృగాలనైనా బంధించే శక్తి తమ

..మిగతా 3 లో



## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక మలుపు

- కేజ్రీవాల్‌పై విచారణకు ఈడీకి అనుమతి

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ మద్యం కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ ఆరవింద్ కేజ్రీవాల్ ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతులు మంజూరు చేశారు. ఈమేరకు ఎల్జీ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. మనీలాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీ

..మిగతా 3 లో




## డ్రగ్స్‌తో సమాజానికి పెను ముప్పు


- యువత వాటికి దూరంగా ఉండాలి
- డ్రగ్స్ ముఠాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది
- పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి
- డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కే రన్‌కు ముఖ్యఅతిథిగా హాజరు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
డ్రగ్స్ సమాజానికి పెను ముప్పుగా పరిణమించాయని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కే రన్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో మనం చూస్తున్నామన్నారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, అవి వ్యక్తిగత జీవితానికే

..మిగతా 3 లో

## నాపై తప్పుడు ప్రచారం ..

..మిగతా 3 లో



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
22.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# అల్లు అర్జున్ కాలు పోయిందా, కన్ను పోయిందా ..?



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


అల్లు అర్జున్ కారణంగానే తొక్కిసలాట జరిగిందని చెబుతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విచారణ జరుగుతుందని తేల్చి చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ్యుల విజ్ఞప్తి మేరకు సంధ్య థియేటర్ ఇష్యూపై ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ వద్ద తాము సెక్యూరిటీ కల్పించలేమని పోలీసులు ముందే హెచ్చరించినా అల్లు అర్జున్ వచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. ఎలాంటి హడావుడి చేయకుండా సినిమా చూసి వెళ్లిపోతే ఏ గొడవ ఉండేది కాదని.. కానీ అల్లు అర్జున్ తన కారులోని రూఫ్ టాప్ నుంచి అభిమానులకు అభివాదం చేస్తూ లోపలికి వచ్చారని రేవంత్ అన్నారు. దీంతో ఆయనను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున లోపలికి వచ్చారని..హీరో కారును లోపలికి పంపించేందుకు గేటు తెరవగా వందలాది మంది అభిమానులు లోపలికి దూసుకొచ్చి పరిస్థితి అదుపు తప్పిందని సీఎం పేర్కొన్నారు. దీంతో ఏసీపీ స్వయంగా అల్లు అర్జున్ వద్దకు వెళ్లి తిరిగి వెళ్లిపోవాలని చెప్పారని, కానీ హీరో మాత్రం వినిపించుకోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చివరికి అరెస్ట్ చేస్తామని చెప్పడంతో అల్లు అర్జున్ అక్కడి నుంచి కదిలారని, వెళ్లేటప్పుడు కూడా చేతులు ఊపుతూ రోడ్ షో చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని, ఆమె బిడ్డను హీరో పరామర్శించలేదని.. అలాంటి మానవత్వం లేనివాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళితే ప్రభుత్వంపై కొందరు విమర్శలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ ఘటనలో అల్లు అర్జున్ కాలు పోయిందా, కన్ను పోయిందా ఎందుకు ఆయనను పరామర్శిస్తున్నారని సీఎం మండిపడ్డారు. వాళ్లలో ఒక్కరు కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని ముఖ్యమంత్రి తెలిపారు. వ్యాపారాలు చేసుకోవడానికి మేం అడ్డురాం.. కానీ ప్రాణాలతో చెలగాటం ఆడితే ఒప్పుకోమని సీఎం రేవంత్ రెడ్డి సినీ పరిశ్రమకు వార్నింగ్ ఇచ్చారు. ఓ మహిళ ప్రాణం పోయిందని, ఆమె కుమారుడు ప్రాణాలతో పోరాడుతున్నాడన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్లు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కీలక మలుపు

మొదటి పేజీ తరువాయి

మద్యం కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈనెల 5న ఎల్జీని అనుమతులు కోరారు. సీఆర్‌పీసీ ప్రకారం.. మనీలాండరింగ్‌కు సంబంధించి ప్రజాప్రతినిధులను విచారించాలంటే ముందస్తు అనుమతులు తప్పనిసరి. అందుకే ఎల్జీని అనుమతులు కోరారు. ఇక, ఇటీవల ఈ కేసులో తనపై విచారణ ప్రక్రియను నిలిపివేయాలని కేజ్రీవాల్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

# కేసీఆర్ కట్టింది.. కాళేశ్వరం కాదు కూలేశ్వరం



మొదటి పేజీ తరువాయి

శాసనమండలి సమావేశాలు శనివారం వాడీవేడిగా జరిగాయి. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే.. రైతు భరోసా, కరెంట్ సమస్యపై అసెంబ్లీలో చర్చించారు.పదేళ్లలో నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్టం ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తాను ఒక సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ చేశానని గుర్తుచేశారు. 10 గంటలు మాత్రమే కరెంట్ వస్తుందని సబ్ స్టేషన్ సిబ్బంది చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో 24గంటల కరెంట్ ఇవ్వలేదని చెప్పారు. 24గంటల కరెంటు ఇచ్చామని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలు ఉపసంహరించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో నల్గొండ జిల్లా తీవ్రంగా నష్టపోయిందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తుచేశారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేసి పదేళ్లు పాలించారన్నారు.

**ఒక్క ఎకరానికి నీళ్లియ్యలే..**

మాజీ మంత్రి హరీష్ రావు ఏం మాట్లాడుతున్నారని నిలదీశారు. నాగార్జున సాగర్ కేసీఆర్ కట్టారా.. వాళ్ల నాన్న కట్టిండా అని ప్రశ్నించారు. నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడుగుదామని.. హరీష్‌రావు, కేటీఆర్ చర్చకు రావాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పుణ్యాన ఏఎంఆర్‌బీ వచ్చిందని గుర్తుచేశారు.

**బావ బామ్మర్ది మూసీకి అడ్డుపడుతున్నారు..**

బావ బామ్మర్ది హరీష్‌రావు, కేటీఆర్ కలిసి నల్గొండ ప్రజలను చంపేస్తారా.. చంపేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీని బాగుచేస్తున్నారని.. దానికి కూడా బావ బామ్మర్ది అడ్డు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహించారు. రైతు భరోసాపై సూచనలు చేయాలని కోరారు. కేటీఆర్ ఇష్యూ డైవర్ట్ చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్నారని.. మరి బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి మోసం చేయలేదా అని నిలదీశారు. ఇంకా ఎక్కువ అబద్ధాలు చెప్పకండి అని అన్నారు.. అబద్ధాల మేనిఫెస్టో మీది. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ మీరు అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అని చెప్పి కూలేశ్వరం కట్టారని విమర్శించారు.. రైతు భరోసాపై సలహాలు, సూచనలు ఉంటే చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

**రూ.50వేల కోట్లు దోచేశారు..**

**ఎక్సైజ్ టెండర్లు ఒక ఏడాది ముందు పెట్టారు.. రూ.2 వేల కోట్లు ముందుగా వసూలు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడికి వెళ్ళాయో తెలీదన్నారు. ఇంటింటికి నీళ్లు ఇయ్యకపోతే ఓట్లు అడుగమని చెప్పాడని.. సిరిసిల్లకు పోదాం ఏ ఇంటికి నీళ్లు వస్తున్నాయో తెలుస్తుందన్నారు. నల్గొండ జిల్లా సూర్యాపేటకు వెళ్దామా అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరు చెప్పి రూ.50 వేల కోట్లు తినేశారని మంత్రి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు.**



# శ్రీతేజ్‌కు అండగా మంత్రి కోమటిరెడ్డి

- ప్రతీక్ ఫౌండేషన్ పేరిట రూ.25 లక్షల సాయం
- వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది
- ఇకపై బెన్‌ఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండదు
- సందేశాత్మక సినిమాలకు మాత్రమే ఇస్తాం
- అల్లు అర్జున్ వల్లే తోపులాట జరిగిందన్న మంత్రి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంధ్య 70 ఎంఎం థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందించారు. తొక్కిసలాటలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను చూసేందుకు మంత్రి కోమటిరెడ్డి సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. బాలుడు శ్రీ తేజ్ తండ్రికి రూ.25 లక్షల చెక్ అందించారు మంత్రి కోమటిరెడ్డి. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి.. బాలుడి తండ్రికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల చెక్ అందించారు. శ్రీ తేజ్ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిసెంబర్ 4న పుష్ప2 ప్రీమియర్ బెనిఫిట్ షో చూడటానికి వెళ్లిన సమయంలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది. వారి కుమారుడు శ్రీ తేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కొడుకు కోరడంతో రేవతి కుటుంబం సినిమా చూసేందుకు వచ్చారు. హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు రావడంతో తోపులాట జరిగింది. హీరో వచ్చిన సమయంలో ఆయన బౌన్సర్లు ప్రేక్షకులు, అభిమానులు అందరినీ తోసేశారు. పోలీసులు వద్దని చెప్పినా, హీరో కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుకుంటూ వెళ్లడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. శ్రీ తేజ్ ఆహారం తీసుకునే పరిస్థితి లేదని డాక్టర్లు తెలిపారు. రేవతి ఆత్ కు శాంతి కలగాలి. పోలీసులు పర్మిషన్ రిజెక్ట్ చేసిన తర్వాత అల్లు అర్జున్ రావడం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. రేవతి భర్త భాస్కర్ కు ధైర్యం చెప్పడానికి, బాలుడ్ని చూసేందుకు హాస్పిటల్ కు వచ్చాను. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ. 25 లక్షలు ఇచ్చాను. బాలుడి ఆరోగ్యం కోసం అయ్యే ఖర్చు బాధ్యత ప్రభుత్వం చూసుకుంటుంది. తెలంగాణలో రాబోయే రోజుల్లో బెనిఫిట్ షోస్ ఉండవు. ఏదైనా సందేశాత్మక సినిమాలు, దేశం కోసం తీసే సినిమాలు, తెలంగాణ చరిత్రపై సినిమాలు వస్తే అప్పుడు బెనిఫిట్ షోలకు అనుమతిపై ఆలోచిస్తాం. రేవతి భర్తకు చాలా అప్పులున్నాయి. పిల్లల ఖర్చు చూస్కునే ప్రయత్నం చేస్తాను. శ్రీ తేజ్ ఆరోగ్యం కుదుట పడేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పారు. శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడి మాటలు వస్తాయో, లేదో చెప్పలేమని వైద్యులు చెప్పారని' కోమటిరెడ్డి తెలిపారు.



# నాపై తప్పుడు ప్రచారం ..

- 22 ఏళ్ల కష్టం , ఒక్క రాత్రిలో పోగొట్టేశారు
- నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు
- రేవతి మృతి చెందినందుకు బాధపడుతున్నా
- అల్లు అర్జున్ షాకింగ్ కామెంట్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాట ప్రమాదవశాత్తు జరిగిందని దీనికి మనస్ఫూర్తిగా రేవతి కుటుంబ సభ్యులకు సారీ చెబుతున్నానని అల్లు అర్జున్ అన్నారు. ఆసుపత్రిలో శ్రీతేజ్ కోలుకుంటున్నాడని .. ఇన్ని టెన్షన్స్ మధ్యలో అదొక్కటే ఆనందాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్లుగా నన్ను చూస్తున్నారని.. ఎప్పుడైనా ఇలా చేశానా, ఏమైనా అన్నానా అని అల్లు అర్జున్ ప్రశ్నించారు. జరిగిన దానిలో ప్రత్యక్షంగా నా ప్రమేయం లేదని కానీ నేనున్న ప్రదేశంలో జరిగింది కాబట్టి దానికి క్షమాపణలు చెబుతున్నానని బన్నీ తెలిపారు. తెలుగువాళ్ల పేరు ప్రఖ్యాతులను ఎక్కడో నిలబెడదామని మూడేళ్లు కష్టపడి చేశానని అలాంటిది నా వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.

సంధ్య థియేటర్‌కి వెళ్లేసరికి పోలీసులే మొత్తం క్లియర్ చేస్తున్నారని.. వాళ్ల డైరెక్షన్‌లోనే నేను నడుచుకున్నానని ఆయన వెల్లడించారు. నన్ను ఒక్కసారి చూస్తే కానీ జనం తప్పుకోరని పోలీసులు కూడా రిక్వెస్ట్ చేస్తారని అందుకే మేం బయటికి వచ్చి ప్రేక్షకులకు అభివాదం చేస్తామని అల్లు అర్జున్ తెలిపారు. వేలమంది నన్ను చూడటానికి వచ్చినప్పుడు నేను లోపల దాక్కోలేనని బన్నీ తేల్చిచెప్పారు. నేనేమీ రోడ్ షో చేయలేదని.. ఏ పోలీస్ ఆఫీసర్ వచ్చి నన్ను కలవలేదని అన్నారు. జనం బాగా వస్తున్నారని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని థియేటర్ యాజమాన్యం, పోలీసులు రిక్వెస్ట్ చేస్తే సినిమా స్టార్ట్ అయిన కాసేపటికే నేను , నా భార్య వెళ్లిపోయామని అల్లు అర్జున్ స్పష్టం చేశారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ చనిపోయారని, ఓ బాబు ప్రాణాపాయంలో ఉన్నాడని తర్వాతి రోజు తనకు తెలిసి షాకయ్యానని ఆయన వెల్లడించారు.

వెంటనే బన్నీ వాసుకి ఫోన్ చేసి వెంటనే థియేటర్ దగ్గరికి పంపించానని అల్లు అర్జున్ తెలిపారు. నేను ఆసుపత్రికి వస్తానంటే మీరు రావొద్దని అంత్యక్రియలు ముగిసిన తర్వాత రేవతి కుటుంబ సభ్యులను మీ దగ్గరికి తీసుకొస్తానని బన్నీ వాసు చెప్పాడని అల్లు అర్జున్ వెల్లడించారు. నా మీద కేసు బుక్ కావడంతో బాధిత కుటుంబాన్ని కలవొద్దని నా లీగల్ టీమ్ చెప్పిందని ఆయన తెలిపారు. చావు బతుకుల్లో ఉన్న వేరే హీరో అభిమానులనే వైజాగ్, విజయవాడ వరకు వెళ్లి కలిసి వచ్చానని.. అలాంటిది నా ఫ్యాన్స్ ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే వదిలేస్తానా అని అల్లు అర్జున్ ప్రశ్నించారు.తాను ఇంట్లో ఉన్నా ఆ కుటుంబం గురించే ఆలోచిస్తున్నానని.. బాబుకి మంచి మెడికల్ ఫెసిలిటీస్‌తో పాటు కొంత మొత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లా వేద్దామని అనుకున్నానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవనే అని ఆయన అన్నారు. ఏం జరిగినా నేను తట్టుకుంటానని కానీ .. నా క్యారెక్టర్‌ను తక్కువ చేయడాన్ని తట్టుకోలేకపోతున్నానని అల్లు అర్జున్ తెలిపారు. 22 ఏళ్లుగా ఎంతో కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవాన్ని ఒక్క రాత్రిలో పోగొట్టారని.. న్యాయపరమైన ఇబ్బందులు తొలగిన తర్వాత అన్ని ప్రశ్నలకు ఆన్సర్ ఇస్తానని బన్నీ స్పష్టం చేశారు. తెలుగోడి సత్తా పెంచాలని చూస్తుంటే లాగెయ్యాలని చూస్తున్నారని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.



# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- వారి జీవనోపాధికి అన్ని విధాలా సహకరిస్తాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- దేవాదుల భూ ప్యాకేజ్(6) భూ నిర్వాసితులకు రూ.11 కోట్ల 40 లక్షల నష్టపరిహారం పంపిణీ



**విశాలభారతి, పాలకుర్తి:**

భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వారికి నష్టపరిహారం అందించడమే కాకుండా.. జీవనోపాధికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం నాడు పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో దేవాదుల ప్యాకేజ్ (6) భూ నిర్వాసితులకు నష్టపరిహారం నిధుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 250 మంది దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారంగా మంజూరైన రూ.11 కోట్ల 40 లక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండా, వారి జీవనోన్నతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయన్నారు. అయితే, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవనోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించటం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం. అవకాశాలు, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ ప్యాకేజ్ (6) ద్వారా పారదర్శక విధానం ద్వారా నిధుల పంపిణీ జరుగుతుందని, ప్రతి వ్యక్తికి ఇది ఉపయోగకరమవుతుందని చెప్పారు. భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధికి పునాది వేస్తుందని స్పష్టం చేశారు. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమమని అభివర్ణించారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యం అని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ఆర్డీవో, ఇరిగేషన్ ఈఈ, ఏఈలు, ఎంపీడీఓ, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయిక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి, పూర్ణచందర్, గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, వేణు, రాజు, సోము నాయక్, సమయ్య, యువజన నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 22.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# బాటసింగారం గురుకులంలో మెగా వైద్య శిబిరం

**పెద్ద అంబర్ పేట్, విశాల భారతి:**

బాటసింగారంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాలతో కామినేని హాస్పిటల్ సౌజన్యంతో రాచకొండ పోలీసులు నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు స్పెషలిస్ట్ డాక్టర్లచే 459 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ సిఐ అంజిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, హయత్ నగర్ ఎంపిఓ మరియు కామినేని ఆసుపత్రికి చెందిన సూపరింటెండెంట్, 30 మంది వైద్యులు, 16 మంది పారామెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నా

## డ్రగ్స్‌తో సమాజానికి పెను ముప్పు

మొదటి పేజీ తరువాయి

కాకుండా సమాజానికి కూడా పెనుముప్పుగా మారతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, నిర్వాహకులు, ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.




# చిన్నారులతో క్రిస్మస్ కేక్ కట్ చేసిన బిఎల్ఆర్

- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, విశాలభారతి:**

రామంతపూర్ లోని అవే మరియా స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడిలో ప్రేమ ,క్షమగుణం పెంపొందాలి అనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణనియం అని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పర్వదినాన్ని ఉప్పల్ ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, స్కూల్ యాజమన్యం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- సమాజ సేవలో భాగస్వాములు కావాలి
- ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం
- పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి
- ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశం

**పటాన్ చెరు,విశాలభారతి**

విద్యార్థులు, యువకులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దని పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్ లను ప్రక్కన పెట్టి క్రీడలు, చదువులపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించి, వైద్య శిబిరం, సేవ కార్యక్రమాలు చేపట్టారు. శనివారం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి సీఐ వినాయక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయమని, నేటి యువత సామాజిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి గ్రామంలో గత వారం రోజులుగా చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి చదువుకున్న యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న శైలజా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, దీంతో అభివృద్ధితో పాటు అనేక మార్పులను తీసుకురావడం సాధ్యమవుతుందని చెప్పారు. ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ గ్రామాన్ని ఎంపిక చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్డారం గ్రామంలో ఐదుగురు విద్యార్థులు కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించి గ్రామానికి మంచి గుర్తింపును తీసుకువచ్చినందుకు విద్యార్థులకు, కోచులకు ఎన్ఎస్ఎస్ తరఫున సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గోపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. కృష్ణయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భీం సింగ్, జనం కోసం మనం ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీ హరికృష్ణ, శశికళ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

**డోర్నకల్, విశాలభారతి:**



కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులకు యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు స్థానిక సమస్యలను వివరించారు. ఈ మేరకు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలలో యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో విద్యార్థులు అనేక సమస్యల వలయంలో విద్యార్థులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీరా రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి రవి, కి వీరబాబు విద్యార్థుల సమస్యలు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం వారికి అందజేశారు. కార్యక్రమంలో స్పారో జిల్లా అధ్యక్షులు ప్రసాద్, యుఎస్ఎఫ్ఐ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం రుణమాఫీ కాలే.. నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి

చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సవాల్ విసిరారు. కొండారెడ్డి పల్లి, పాలేరు ఎక్కడికైనా వెళ్దామని ఛాలెంజ్ చేశారు. శనివారం అసెంబ్లీలో రుణమాఫీపై చర్చ జరిగింది. దీనిపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. రైతులను అడుగుదామని అన్నారు. వంద శాతం రుణమాఫీ అయినట్లు నిరూపించాలని కేటీఆర్ అన్నారు. రైతుబంధుపై సమగ్ర చర్చ జరగాలని కేటీఆర్ అన్నారు. రైతు భరోసాను ప్రారంభించింది తామేనని స్పష్టం చేశారు. రైతుబంధుతోనే సాగు విస్తీర్ణం పెరిగిందని గుర్తుచేశారు.

**రైతు బంధు ఒక పంటకా..? రెండు పంటలకా..?**

201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 202021లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారని కేటీఆర్ తెలిపారు.

**24 గంటల కరెంట్ ఎక్కడ..?**

అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలని.. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలని.. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉందన్నారు గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? బీఆర్ఎస్ హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారని.. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారని కేటీఆర్ తెలిపారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దామన్నారు. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుందన్నారు. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసిందని.. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు అని కేటీఆర్ అన్నారు.

# వేరే దేశంలో అయితే.. కేసీఆర్‌ను ఉరితీసేవాళ్లు..

మొదటి పేజీ తరువాయి

సభ్యులకు ఉందన్నారు. బీఆర్ఎస్ సభ్యులు విధ్వంసకారులుగా తయారయ్యారంటూ విరుచుకుపడ్డారు. మూసీ ప్రక్షాళన చేయాలా వద్దా?.. మూసీపై నల్గొండ జిల్లా ప్రజలను అడుగుదాం అని సభలో ముఖ్యమంత్రి అన్నారు.

**కూలేశ్వరం కట్టారు...**

గత ప్రభుత్వం 11.5 శాతం వడ్డీతో అప్పులు తెచ్చిందని.. బీఆర్ఎస్ తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడం వల్ల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేయలేకపోతున్నామన్నారు. కొన్ని ముఖ్య ప్రాజెక్టులకు వరల్డ్ బ్యాంక్ రెండు శాతం వడ్డీకే రుణాలు ఇస్తుందన్నారు. 11.5 శాతం వడ్డీకి అప్పు తెచ్చిన వారిని ఏం చేయాలని అడిగారు. ఇలాంటి తప్పు చేస్తే వేరే దేశంలో ఉరి వేసేవారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. కేసీఆర్ పదేళ్లు కష్టపడి కూలేశ్వరం కట్టారని దుయ్యబట్టారు. గత పాలనలో పనులు చేయించుకుని బకాయిలు పెట్టారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు పెట్టారని.. ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టిపోయారన్నారు. మొత్తం రూ.40,154 కోట్ల బకాయిలు అప్పగించారన్నారు. పదేళ్లు పాలించి విధ్వంసం సృష్టించారన్నారు. "నేను తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడకి రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధిని అడ్డుకుంటారా...**

కొడంగల్‌లో 1300 ఎకరాల భూసేకరణ చేస్తే రాద్ధాంతం చేశారని.. యువతకు ఉపాధి కల్పించాలనుకుంటే అడ్డుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా ప్రాంత ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటారా" అంటూ మండిపడ్డారు. "మూసీ ప్రాజెక్టు వద్దంటారు.. పరిశ్రమలు వద్దంటారు. మెట్రో విస్తరణ వద్దంటారు.. మరి అభివృద్ధి ఎలా సాధ్యం. ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ చేపట్టాలా? వద్దా? అంటూ సభలో బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

**హరీష్‌వి తప్పుడు లెక్కలు..**

తాము జన్వాడలోనో, మొయినాబాద్‌లోనో ఫౌంహౌస్ కట్టుకోలేదన్నారు సీఎం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడం కోసమే అప్పులు చేయాల్సి వస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయకపోతే.. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఉండేవి కాదని.. బిల్లులు ఆగేవి కాదన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు ఉరేసినా తప్పులేదన్నారు. ఇష్టారీతిన అధిక వడ్డీ రేట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని మండిపడ్డారు. వడ్డీ శాతం తగ్గించమని ఆర్థిక శాఖ మంత్రి కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. "మా ప్రభుత్వం ఏర్పాటు నాటికి రాష్ట్ర అప్పు 7 ,11,911 కోట్లు. నేటికి రాష్ట్ర అప్పు రూ.7,22,788 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పు చేసిందని హరీష్ రావు అంటుంటున్నారు. కానీ మేము చేసిన అప్పు కేవలం రూ.11 వేల కోట్లే. సంవత్సరంలో మేము ఏం చేయలేదని విమర్శిస్తున్న బీఆర్ఎస్... పదేళ్ళలో ఒక్క హాస్టల్‌కైనా పర్మినెంట్ బిల్డింగ్ కట్టారా.. బాత్రూమ్‌లు లేక.. నీళ్లు తాగితే బాత్రూమ్ వస్తుందని ఆడ పిల్లలు నీళ్లు తాగడం లేదు. 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం.. మేము భూములు అమ్మి.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు. 19 కార్పోరేషన్‌ల పేరు మీద రూ.1,29,650 కోట్ల అప్పు బీఆర్ఎస్ చేసింది. కార్పోరేషన్‌లలో చేసిన అప్పుకు.. కార్పోరేషన్‌లే అప్పు కడతాయని అగ్రిమెంట్ చేసుకున్నారు. హరీష్‌రావు తప్పుడు లెక్కలు చూయించారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ బొందల గడ్డగా మార్చింది. తప్పుడు లెక్కలు చూపించి.. అధిక అప్పులు తెచ్చారు.. ఇప్పుడు ఆ తప్పుడు లెక్కలనే తమ గొప్పగా చెప్పుకుంటున్నారు" అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలు చేశారు.

**సంక్రాంతి తర్వాత రైతుబంధు**

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తామని మరోసారి స్పష్టం చేశారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. అన్ని పార్టీలు, ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకుని రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. విధివిధానాలు రూపొందించి రైతు భరోసా మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన రైతుబంధు పథకంలో.. వ్యవసాయం చేసేవారికి వారికి పెట్టుబడి సహాయం అని స్పష్టంగా పేర్కొందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆశించినంత లాభం చేకూరలేదన్నారు. సాగుచేయని భూములకు రూ. 22,606 కోట్లు రైతుబంధు ద్వారా అందిందన్నారు. లేఅవుట్‌లకు, రాజీవ్ రహదారి భూములకు, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు రైతు బంధు సహాయం అందించారని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.

**దొంగ పాస్ పుస్తకాలతో వేల కోట్లు కొట్టేశారు..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు సహాయం పొందారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ పెద్దల అనుచరులు, బంధువుల పేర్లతో రూ.వేల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారని ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారనుకున్నామంటూ కేసీఆర్‌పై సెటైర్లు వేశారు. మీరు కాదు మాకు ఆదర్శం.. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే మేము ఇక్కడ ఉండేవారం కాదంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. వ్యవసాయదారులు మాకు ఆదర్శం. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో మీ సూచనలు చెప్పండి. అబద్ధాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యల పై అబద్ధాలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. '2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు. 2014 నుంచి 16 మధ్య NCRB ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు.



**రుణమాఫీ.. ఒక్క ఏడాదిలోనే చేసి చూపించాం**

బీఆర్ఎస్ పదేళ్లలో సంపూర్ణంగా చేయలేని రుణమాఫీని తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో కాలంలో కేవలం 27 వేల కోట్ల రుణమాఫీ చేస్తే.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ సమయంలో 20 వేల 616 కోట్లు రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగులో లేని భూములకు 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి ఐదేళ్లలో 16 వేల కోట్లు రుణమాఫీ చేశారని, లక్ష మిత్తి ఉంటతే 80 వేలు మిత్తీలకే సరిపోయిందని అన్నారు. రెండో సారి 11 వేల 909 కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. ఐదేళ్లలో నికరంగా చేసిన రుణమాఫీ 3384 కోట్లు మాత్రమేనని అన్నారు. ఓఆర్ఆర్ అమ్మి రెండో విడత రుణమాఫీ డబ్బులు ఇచ్చారని తెలిపారు. పదేళ్లలో అధికారంలో ఉన్నపుడు బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ 27 వేల కోట్లు చేస్తే.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 27 రోజుల్లో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కేవలం 27 రోజులలో 17 వేల కోట్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ఏడాదిలోనే అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం 20 వేల 616 కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్లే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయలేకపోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి ఈ అప్పే లేకపోతే అద్భుతాలు సృష్టించేవాళ్లమని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోవడానికి కారణం బీఆర్ఎస్ పాపాత్ములేనని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ

ఆమనగల్లు, విశాలభారతి :

తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల పోగొట్టుకున్న ఆరు సెల్ ఫోన్ లను రికవరీ చేసి శనివారం బాధితులకు అప్పగించినట్లు ఎస్సై శ్రీకాంత్ చెప్పారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఫోన్ల చోరీకి గురైన, పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ లోని పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అనుమానితుల నుండి పాత ఫోన్లు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అనుమానం వస్తే 100 కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జాషువా ను ఎస్ఐ అభినందించారు.



## సాంకేతిక పరిజ్ఞానంతో ఇంట్రవస్క్యులర్ అల్ట్రా సౌండ్ చికిత్స

- మొదటిసారిగా శ్రీశ్రీ హోలీస్టిక్ హాస్పిటల్లో ప్రారంభం

శేరిలింగంపల్లి,విశాలభారతి:

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంట్రా వస్క్యులర్ అల్ట్రా సౌండ్ చికిత్స విధానాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లోని మొట్టమొదటి సరిగా హైదరాబాద్ కొండాపూర్ మసీదు బండ లోని శ్రీ శ్రీ హోలీస్టిక్ హాస్పిటల్ లో వైద్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్డియలాజిస్ట్ డాక్టర్.వికాస్ రెడ్డి మాట్లాడారు. ఆర్టిఫిసియల్ ఇంటిలెజెన్స్ ద్వారా స్టంట్ ను తక్కువ సమయంలో అమర్చాగల్గుతమని తెలిపారు. విప్లవత్మక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా స్టెంట్స్ వేయడానికి తక్కువ సమయంలో సులభంగా స్టంట్ వేయవచ్చని అన్నారు.రక్త నాళాలు ఎంత వరకు బ్లాక్ అయ్యాయో ఈ పరికరం ద్వారా తెలుసుకొని సరైన సమయంలో చికిత్స చేయవచ్చున్నారు.స్టంట్ వేసాక కూడా స్టంట్ విస్తరించాలా, లేదా అనేది ఈ పరికరం ద్వారా స్పష్టంగా తెలుస్తుందన్నారు.నూతన టెక్నాలజీ ప్రవేశ పెట్టాకా విజయవంతంగా ఒక పేషెంట్ కు చికిత్స చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం పంచిన ఎడ్యుకేషన్ ఫెయిర్

- సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించి వివరించిన ఏం.ఎస్. రెడ్డి పాఠశాల విద్యార్థులు
- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎడ్యుకేషన్ ఫెయిర్
- పాఠశాల కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం ఎస్ రెడ్డి పాఠశాలలో విద్యార్థులు ప్రయోగాత్మకంగా సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించి ఎడ్యుకేషన్ ఫెయిర్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు సుమారు 70 ప్రదర్శనలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించడం జరిగిందన్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా విద్యార్థిని విద్యార్థులు తమకు తెలిసిన విషయాలను ప్రదర్శనలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రదర్శనలతో విద్యార్థుల విజ్ఞానం పెంపొందుతుందన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వాటర్ ఇన్ లైఫ్, సోలార్ సిస్టం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పర్యాటక ప్రదేశాలు, ఆర్గానిక్ కూరగాయలతో కలిగే లాభాలు, తెలంగాణ బతుకమ్మలను ప్రదర్శించి ప్రదర్శనకు వచ్చిన తల్లి



దండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ స్వర్ణలత, ప్రిన్సిపాల్ రజిని, ఆర్ కె ఎల్ కె కళాశాల ప్రిన్సిపల్ త్యాగరాజు, మాథ్స్ సీనియర్ లెక్చరర్ భరత్, కంభం వెంకటేశ్వర్లు, లింగాల శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల సీజ్

శేరిలింగంపల్లి,విశాలభారతి:

శేరిలింగంపల్లి సర్కిల్20 పరిధిలోని ఆక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏకంగా సీజ్ మంత్రం పాటిస్తున్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్నగర్లో పోలీసు బందోబస్త్ నడుమ ఏకంగా 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే గత శనివారం 6 భవనాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా గుర్తించి సమస్యలు తలెత్తకుండా నోటీసులు జారీ చేసి సీజ్ చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు ఉన్నంత వరకు నిర్మాణాలు చేయాలని, అదనపు అంతస్తులు చేపట్టిన ఇదే తంతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్, చైన్మెన్ ఐలయ్య, నెట్ ఇంజనీర్స్ మధుకర్ రెడ్డి, మిత్ర, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి

- డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

ఆమనగల్లు, విశాలభారతి :

కల్వకుర్తి నియోజకవర్గంలో అధికంగా ఉన్న నిరుపేద ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా అధిక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని కోరుతూ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తను కోరినట్లు వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వారికి చేరే విధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరినట్లు తెలిపారు. నిరుపేదలైన ఆర్యవైశ్యులు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు చిన్న చిన్న కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని గుర్తు చేశారు. వారికి కార్పొరేషన్ ద్వారా ప్రోత్సహించి అత్యధికంగా రుణాలు అందించే విధంగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆమెను శాలువా, పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు. చైర్ పర్సన్ ను కలిసిన వారిలో ఇటిక్యాల మండల పిఎసిఎస్ చైర్మన్ రంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మాణిక్య రెడ్డి లు ఉన్నారు.




## అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి

ఆమనగలు, విశాలభారతి :

అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రధాత, భారతదేశానికి దిక్సూచి అలాంటి మహనీయుని అవహేళన చేసేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీరుని ఖండిస్తూ వెంటనే క్షమపన చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలోయువజన సంఘం నాయకులు జంతుక శంకర్, భీమయ్య, మైసయ్య, సాయిలు,అబ్దుల్ హఫీజ్ ,రమేష్, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ సత్వభవనంలో అగ్నిప్రమాదం

- ఇనార్బిట్మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగా చెలరేగిన మంటలు
- సత్వ ఎలిక్విర్ భవనంలోని ఐదో అంతస్తులో ఘటన
- మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



శేరిలింగంపల్లి,విశాలభారతి:

హైదరాబాద్ మాదాపూర్లోని ఓ సాఫ్ట్వేర్ కార్యాలయంలో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇనార్బిట్మాల్ ఎదురుగా ఉన్న సత్వ భవనంలో భారీగా మంటలు చెలరేగాయి.దాంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు.సత్వ ఎలిక్విర్ భవనంలోని ఐదో అంతస్తులో ఈ ఘటన చోటు చేసుకుంది.ఇక అగ్ని ప్రమాదానికి సిలిండర్లు పేలడంతో భవనం పాక్షికంగా దెబ్బతింది. ఈ అగ్ని ప్రమదంతో సమీపంలో ఉన్న సాఫ్ట్ కంపెనీల ఉద్యోగులను అధికారులు అక్కడి నుంచి పంపించివేశారు. కాగా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఆమనగల్లు, విశాలభారతి:

ఆమనగల్లు పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్ లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.రోజు మాదిరిగానే విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ధ్యానముద్రలో ధ్యానం చేసి ఆకట్టుకున్నారు. ధ్యాన సాధన తో మానసిక ఉల్లాసం, మనస్సు కు ప్రశాంతత చేకూరుతుందని పాఠశాల నిర్వాహకులు ప్రదీప్ కుమార్ , శివలింగం, సంజీవ్ కుమార్, కోట్ల వెంకటేష్ తెలిపారు. చిన్నప్పటినుండే ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రతి రోజు విద్యార్థులకు ధ్యానం గురించి వివరించడమే కాకుండా సాధన కూడా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుమతి, సమ్రిన్, ఆసియా, జయ లక్ష్మి,బాలీశ్వర్, నికిత, మౌనిక ,జ్యోతి, అనూష, సునీత, సరస్వతి తదితరులు ఉన్నారు.



## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, విశాలభారతి

రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యల బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన ,తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు సిపిఎం ఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 22.12.2024
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com
5
vishalabharathi Telugu Daily

# GENERAL NEWS

## చెట్లు జీవం పోసుకునేలా చర్యలు తీసుకోవాలి



బాల్కొండ, విశాల భారతి

మోర్తాడ్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లపై సుందరీకరణ, పచ్చదనం కోసం నాటిన చెట్లు ఎండిపోవడాని చూసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వాటిని పరిశీలించారు. ప్రస్తుతం చెట్లకు సరిగ్గా నీళ్లు పట్టక చెట్లు అన్ని ఎండిపోతున్నాయని, క్రమం తప్పకుండా నీళ్లు పట్టి మళ్ళీ నేను వారానికి వచ్చే లోపు చెట్లు అన్ని జీవం పోసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మోర్తాడ్ స్పెషల్ ఆఫీసర్ఎంపీడీఓను ఫోన్లో ఆదేశించారు.



## సమాచార నమోదుకై మొబైల్ ట్యాబులు ఇవ్వాలి

- జంతుక శంకర్

ఆమనగల్లు, విశాలభారతి :

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించడం శుభపరిణామేనని సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ చెప్పారు. శనివారం ఆమనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జంతుక శంకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమాచార నమోదుకై మొబైల్ ట్యాబులు ఇవ్వాలని,సంబంధిత వార్డు అధికారులకు మొబైల్ ట్యాబులు ఇవ్వకపోవడం వల్ల వ్యక్తిగత మొబైల్లలో కుటుంబ వివరాలు నమోదు చేసే ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల ప్రజలు, ఇంద్రమ్మ ఇండ్ల పర్యవేక్షణ అధికారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులకు మొబైల్ ట్యాబులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపోగు మల్లేష్, మైనార్టీ నాయకులు మోహిన్ తదితరులు పాల్గొన్నారు.




## అట్టహాసంగా ప్రారంభమైన ధ్యాన మహోత్సవాలు

ఆమనగల్లు, విశాలభారతి :

కడ్తాల మండల కేంద్రం సమీపంలోని వెలసిన మహేశ్వర మహా పిరమిడ్ లో మహిళా ధ్యాన మహోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 11 రోజుల పాటు నిర్వహించే ధ్యాన మహోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి మహా చక్రాలను స్వర్ణమాల పత్రీజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాసతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని ,అందుకోసం ప్రతి ఒక్కరు ధ్యాన మార్గాన్ని ఎంచుకుని ధ్యానం చేయాలని సూచించారు. శాకాహార జగతి తోనే ప్రపంచశాంతి సాధ్యమన్నారు. ధ్యానం సర్వరోగనివారిణి ధ్యానం తోనే ఏ రోగాన్ని అయినా దూరం చేయొచ్చన్నారు.అనంతరం డిసెంబర్ 21 ని ప్రపంచ ధ్యాన దినోత్సవం గా ప్రకటించినందుకు పరిమళ పత్రీజీ కేక్ కట్ చేసి ద్యానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




## ఆశీర్వద సువార్త స్వస్థత సభల పోస్టర్స్ ఆవిష్కరణ

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట పట్టణ కేంద్రం లోని రెవ. డా. ధరవత్ లాకు నాయక్ రేణుక రీచ్ ఇండియా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో 12,13,14 తేదీలలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల పోస్టర్స్ ను సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హాజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ లు ప్రార్థించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, బానోత్ సుధాకర్,దానియేలు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

- ఎంపీడీవో కార్యాలయంలో రేపు "ప్రజావాణి కార్యక్రమం" ప్రారంభం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి :

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం, ఇబ్రహింపట్నం డివిజన్ కు సంబంధిచిన ప్రజావాణి కార్యక్రమం రేపు ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభమవుతుందని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు వినతులు, ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహించబడుతుందని చెప్పారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన అర్జీలతో పాటుగా ఇతర శాఖలకు సంబందించిన వినతులు స్వీకరించబడుతుందని అన్నారు. డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు





## ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా పడి పూజ

- అధిక సంఖ్యలో పాల్గొన్న మాలదరణ స్వాములు, భక్తులు
- అభిషేకం, అర్చనలు చేసిన పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట, విశాలభారతి

భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని శభరి నగర్ లో ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ తోట నర్సయ్య, వెంపటి పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధన చేసి పూజలు చేస్తే స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రతి ఫలం పొందుతారని అన్నారు. వంటి పూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీషులు తప్పక ఉంటాయన్నారు. నిష్టతో పూజలు చేసి, ఎల్లవేళలా స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి పడి పూజ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి గత 37 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ తోట నర్సయ్య, వెంపటి పురుషోత్తంను ప్రత్యేకంగా అభినంచారు. ఆధ్యాత్మిక జీవితంతో వ్యక్తి సన్మార్గంలోకి వస్తారని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. లోకాలను కాపాడే ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పవిత్రమైన అయ్యప్పస్వామి మాలధారణకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుదని ఆయన తెలిపారు. అత్యంత భక్తిశ్రద్ధలతో లోక కల్యాణం కోసం పూజ కార్యక్రమలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. హరిహారసుతుడు అయ్యప్పస్వామి అనుగ్రహముతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని వారు తెలిపారు. స్వాములు అందరూ కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం మాలదారణ స్వాములను పేరు పేరున ఆప్యాయంగా పలకరించారు.




## ఏసు క్రీస్తు దేవుని పరిచర్య సేవలు విస్తరించాలి

- రీచ్ ఇండియా వ్యవస్థాపకులు లాకు నాయక్, రేణుక ధరావత్
- రీచ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా 22వ సెమీ క్రిస్మస్ వేడుకలు

సూర్యాపేట, విశాల భారతి

ఏసుక్రీస్తు దేవుని పరిచర్య సేవలు విస్తరించాలని రీచ్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు రెవరెండ్ ధరావత్ లాకునాయక్ రేణుక అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్ లోని బీబీ గూడెం రీచ్ ఇండియా చర్చిలో రీచ్ ఇండియా వ్యవస్థాపకులు లాకు నాయక్ ఆధ్వర్యంలో22వ సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీచ్ ఇండియా, బంగ్లాదేశ్ శ్రీలంక నేపాల్ వంటి దేశాల్లోనే కాక భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, వంటి ఆరు రాష్ట్రాల్లో విస్తరించిందని అన్నారు. ఏసు క్రీస్తు ఉన్న ఇల్లు పరలోక పట్టణమని ప్రతి ఇంటిలో ఏసు ఉండాలని ఏసుక్రీస్తు ఉండిన చర్చిలు వ్యక్తులు, కుటుంబాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. రిచ్ ఇండియా చర్చ్ సంస్థలో పనిచేస్తున్న పాస్టర్లు సంఘస్తుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లుబిషప్ సాల్మన్ రాజు, రెవరెండ్ జాన్ మార్కు, బిషప్ దుర్గం ప్రభాకర్, రెవరెండ్ అజారయ్య, బాబురావు, గాబ్రియల్, జేమ్స్, రీచ్ ఇండియా ప్రెసిడెంట్ డానియెల్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ లింగా నాయక్, సైదా నాయక్, రాజేష్, పాస్టర్లు రూబెన్, తదితరులు పాల్గొన్నారు.




## 'బీజేపీ దిగజారుడు రాజకీయం చేస్తోంది'

- 'దేశంలో మతకల్లోలాలు సృష్టిస్తోంది'
- 'అధికారం కోసమే కమలం పార్టీ తాపత్రయం'
- 'సీపీఎం నాయకుల తీవ్ర విమర్శలు'
- 'అబ్దుల్లాపూర్‌మెట్‌లో సీపీఎం మహాసభలు విజయవంతం'
- 'సీపీఎం మండల కార్యదర్శి ఈ.నర్సింహ ఏకగ్రీవం'

తుర్కయంజాల్, విశాలభారతి:

దేశంలో బీజేపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని, దేశంలో మతకల్లోలాలు సృష్టించేందుకు యత్నిస్తోందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య, బి.సామేల్ విమర్శించారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని శివ గార్డెన్స్‌లో సీపీఎం మండల మూడో మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య, సామేల్ మాట్లాడుతూ దేశంలో దళితులు, మైనార్టీల మీద దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూమతం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. హిందూ సెంటిమెంట్‌ను బీజేపీ రాజకీయాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని కించపరుస్తూ, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొస్తోందని మండిపడ్డారు. అంబేద్కర్‌ను కించపరుస్తూ పార్లమెంట్‌లో మాట్లాడిన అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఏర్పుల నర్సింహ, సభ్యులుగా గుండె శివ, పరకాల ముత్యాలు, ఆలేటి ఆటం, పారంద శ్రీను, బి.సరిత, ఇరుగు భిక్షపతి, చిర శివ, మేడిపల్లి శ్రీశైలంను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్, సీపీఎం జిల్లా నాయకులు డి.కిషన్, గుండె శివ, మండల నాయకులు ముత్యాలు సరిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహల నిరోధకంపై అవగాహన సదస్సు

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ ఆధ్వర్యంలో సాధన సంస్థ వారు పిల్లలకు బాల్య వివాహల నిరోధకంపై ,బాల కార్మికులపై,బాలలపైన జరుగుతున్న హింసలపైన,బాలల అక్రమ రవాణాలపైన పిల్లలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబైలైజర్ నిరీక్షణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న హింసలపై ఎలా జాగ్రత్త ఉండాలో, పిల్లలకు అవగాహనా కల్పిస్తు బాల్య వివాహలు జర్పించిన తల్లిదండ్రుల పై, కుటుంబ సభ్యులపై, దానికి ప్రోత్సహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటారని, అలాగే బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 సంప్రదించాలని వివరించారు. అలాగే సైబర్ క్రైమ్స్ నేరల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మొబైల్ ఫోన్లలో సంబంధం లేని లింక్స్ ఓపెన్ చేయద్దని, అలాగే ఓటీపీ చెప్పి డబ్బు పోగొట్టుకున్న వాళ్ళు 24 గంటలలోపు 1930 అనే నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు ఇస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి వచ్చే మార్గం ఉందని తెలిపారు.

## ధ్యాన మహోత్సవాల జ్యోతి ర్యాలీ

ఆమనగల్లు, విశాల భారతి :

కడ్తాల్ మండల కేంద్రంలోని అన్మాస్ పల్లి కైలాసపురి పిరమిడ్ లో 11 రోజులపాటు మహాధ్యానయాగం ఉత్సవాల సందర్భంగా వెలిగించిన జ్యోతి ర్యాలీ కడ్తాల్ మండల కేంద్రంనుండి 500 కార్ల ద్యానులతో జ్యోతీని కైలాసురిలోని పత్రీజీ శక్తిస్థలి తీసుకోవచ్చారు. అనంతరం పిరమిడ్ వ్యవస్థాపకులు పత్రీజీ కి నివాళ్లు అర్పించారు. అనంతరం 11 రోజుల పాటు నిర్వహించే ధ్యాన మహాయాగల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణమాల



పత్రీజీ ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. మహాయాగం ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ధ్యానులతోపాటు ప్రపంచ దేశాలకు చెందిన ధ్యానులు, సందర్శకులు హాజరయ్యారు.




# యువత డ్రగ్స్ మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలి

- పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి
- పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

ఎల్బీనగర్ ,విశాలభారతి:

హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2K RUN కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు.యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా పెనుముప్పుగా మారతాయని తెలిపారు.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణా విద్య సమితి చేస్తున్న ప్రయత్నం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ , రవి, గణేష్, అశోక్, మంత్రి రాజు,సంతోష్ నాయుడు , మహేందర్ నాయుడు మరియు వివిధ కళాశాలలకు చెందిన 5 వేల మంది విద్యార్థులు, యువకులు, , ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు..

## వీడ్కోలు పలికిన అధ్యాపకులు



అడ్డగూడూరు, విశాలభారతి:

మండల పరిధిలోని బొడ్డుగూడెం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కోక వేణు బదిలీపై మోత్కూరు మండలంలోని పల్లెర్ల గ్రామానికి వెళుతున్న సందర్భంగా ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొడిషాల నాగరాజు, ఉపాధ్యాయులు పొన్నాల శేఖర్, చైర్మన్ కొమ్ము దేవేంద్ర, విద్యార్థులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# గణిత ప్రదర్శనను ప్రారంభించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు,విశాలభారతి

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీ గౌతమ్ మోడల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత ప్రదర్శన నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ ప్రతిభను గణిత ప్రదర్శనల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను తిలకించి విద్యార్థుల మేధాశక్తిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గణిత ప్రదర్శనలు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఆమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం రాష్ట్ర మహాసభలకు విస్తృత ఏర్పాట్లు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- - వచ్చే నెల 25న సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ
- కిర్బీ కార్మికులు విరాళాలు అందజేత

పటాన్ చెరు,విశాలభారతి

జనవరి 25, 26, 27, 28 తేదీలలో సంగారెడ్డిలో మొదటిసారి జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం పటాన్ చెరు పట్టణం లోని శ్రామిక భవన్ లో కిర్బీ కార్మికులు మహాసభలను పురస్కరించుకొని విరాళాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిపి భవిష్యత్తు పోరాటాల పంతను నిర్ణయిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల వార్గపై విస్తృతంగా చర్చ జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పోరాట నాయకులు, ఢిల్లీ నుంచి అఖిలభారత నాయకులు కూడా హాజరవుతున్నారన్నారు. మొదటి రోజు జనవరి 25న సంగారెడ్డిలో భారీ ప్రదర్శన, భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్మికులను ప్రజలను పెద్ద ఎత్తున సమీకరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ దృష్టి పెట్టాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. మహాసభలకు సహకరిస్తున్న వారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కే రాజయ్య, యూనియన్ నాయకులు వీఎస్ రాజు, మల్లేష్, ఏడుకొండలు, నాగప్రసాద్, వెంకట్, సోమన్న, లక్ష్మణ్, రాములు, బిలాల్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు

- దేవాలయంలో మౌళిక వసతులు కల్పించాలి
- జై గౌడ సంక్షేమ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్.

సూర్యాపేట, విశాల భారతి

సూర్యాపేట పట్టణంలోని తాళ్ల గడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం గౌడ సంగం కుల పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయం లో కుల పెద్దలు దేవాలయం చైర్మన్ బైరు వెంకన్న గౌడ్, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట్ల లింగయ్య, జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, సూర్యాపేట గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కేక్కిరేణి నాగయ్య తో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతు సూర్యాపేట పట్టణనికి చెందిన ఐతగాని మల్లయ్య కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా దేవాలయం లో తోరణాలతో అలంకరణ చేసి కుల పెద్దలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. దేవాలయంలో భక్తుల సౌకర్యర్థం మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఎంతో పేరు గాంచిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐతగాని మల్లయ్య కుమారుడు డాక్టర్ సందీప్ గౌడ్ వివాహ మహోత్సవం సందర్భంగా అయన నివాసంలో మామిడి తోరణాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి చైర్మన్ బైరు వెంకన్న గౌడ్,సూర్యాపేట లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య, జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, సూర్యాపేట జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కెక్కిరేణి నాగయ్య గౌడ్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్,బూర బాల సైదులు గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్,రాపర్తి రాము,నర్సింగ్ నాగరాజు,రాపర్తి సైదులు,బైరు నాగరాజు, కెక్కిరేణి యాదగిరి,రాపర్తి జానయ్య,దుర్గయ్య,రమేష్,లక్ష్మయ్య, సైదులు,నాగరాజు ,నాగేందర్,సైదులు,పాపయ్య,రమేష్,పర్శి ,దేవేందర్,నగేష్,మహేష్,అంజయ్య,పాల సైదులు,మరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖైదీలకు ఉచిత న్యాయ సాయం అందిస్తాం

- జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేట, విశాల భారతి

స్వతహాగా న్యాయవాదిని నియమించు కోవడానికి ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు న్యాయ సేవ అధికార సంస్థ తరపున ఉచిత న్యాయ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సూర్యాపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి ఖైదీలకు వివరించారు. శనివారం స్థానిక సబ్ జైలును తనిఖీ చేసి ఖైదీలతో ఆమె మాట్లాడారు. క్షణికావేశం కారణంగా కేసులపాలై సమాజంలో అగౌరవపాలు కావద్దని ఆమె ఖైదీలకు హితవు చెప్పారు. జైలు జీవితం గడపడం మూలంగా జైల్లో ఉన్న వ్యక్తితో పాటుగా అతని కుటుంబం కూడా సమాజంలో చిన్న చూపుకు గురవుతుందని అది వారి యొక్క మానసిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం కలుగజేస్తుందని ఆమె వివరించారు. కక్షలు, పంతాలు, పట్టింపులు,కర్కశ స్వభావానికి దూరంగా ఉండాలని ఒక వ్యక్తి నేరం చేశాడా లేదా అనేది న్యాయస్థానంలో రుజువు కాకపోయినప్పటికీ అతని మనస్సాక్షికి ఖచ్చితంగా తెలుస్తుంది అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని ఇప్పటికే అందించామని భవిష్యత్తులో కూడా అదే వరవడి కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఇంకా జైలులో ఏదైనా సమస్యలు ఉంటే తనకు ప్రత్యక్షంగా లేఖ ద్వారా తెలియపరచాలని ఆమె ఖైదీలకు సూచించారు. సబ్ జైలును క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె సబ్ జైలు యొక్క నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్, జిల్లా ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు సత్య నారాయణ పిళ్ళే , వెంకటరత్నం, భట్టిపల్లి ప్రవీణ్, సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ సిబ్బంది మంత్రిప్రగడ సీతా రామచంద్రరావు, ప్రవీణ్, రామకృష్ణ, సైదిరెడ్డి,మౌలాబి, శారద, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల, జానయ్య, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల తదితరులు పాల్గొన్నారు.



## భీమ్‌గల్‌లో ఘనంగా

# అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

బాల్కొండ, విశాల భారతి

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని చొక్కాయ గుట్ట వద్ద అయ్యప్ప సన్నిధానం నుండి ఉత్సవమూర్తిని భీమ్‌గల్ ప్రధాన విధుల గుండా సుమంగళీ చౌరస్తా, ముచ్కూర్ చౌరస్తా, నంది గల్లి, పాత అగడి బజార్ పట్టణ విధులలో అయ్యప్ప ఉత్సవమూర్తిని అయ్యప్ప భక్తులు,గురు స్వాములు ఊరేగింపు ఘనంగా కొనసాగిందని పోల్కం సుదర్శన్గురుస్వామి తెలిపారు. అయ్యప్ప సన్నిధానంలో మొదట గణపతి గౌరమ్మ నవగ్రహ కుమార స్వామి స్వామివారి కలూస పూజ నిర్వహించి అనంతరం శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ఆరాట్టు మహోత్సవం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ ప్రారంభించారు. ఉత్సవ విగ్రహంతో పలు వీధుల గుండా ఊరేగింపుతో వచ్చి అయ్యప్ప గుట్ట వద్ద గంగ స్నానం నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ( భిక్ష) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నె స్వాములు,కత్తి స్వాములు,గురు స్వాములు పర్శ రత్నం స్వామి,అశోక్ గౌడ్ స్వామి,శ్రీనివాస్ స్వామి,గోపి స్వామి,సంతోష్ స్వామి, విఘ్నేశ్వర్ స్వామి,కన్నె స్వాములు నర్సా గౌడ్ స్వామి,కాశి స్వామి,నవీన్ స్వామి, అరుణ్, సతీష్,వేణు స్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా జాల మణి పుట్టిన రోజు వేడుకలు

మునుగోడు, విశాల భారతి

మండల కేంద్రంలోని శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రేస్ నాయకులు నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జాల మణి పుట్టినరోజు సధర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లి పూర్ణచంద్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బోయపర్తి ప్రసాద్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నక్క వెంకన్న, ముంత హేమంత్, మహేష్ కొంక రాజు, సాయిరాం, వెంకన్న, రంజిత్, తదితరులు పాల్గొన్నారు



## మిత్రునికి అండగా నిలిచిన

# పదోతరగతి స్నేహితులు

దేవరుప్పల, విశాల భారతి

దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మర్రిపెల్లి యాకయ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే శనివారం యాకయ్యతో పాటు దేవరుప్పుల మండల కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకున్న ఎస్ఎస్సి 199394 బ్యాచ్ మిత్రులు వారి ఇంటికి వెళ్లి యాకయ్య చిత్రపటానికి పూలు చల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 32 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వనమాల సతీష్,బుక్క శ్రీధర్,యామ సంతోష్,తీగల శ్రీనివాస్, బీరయ్య, వెంకన్న, చిన్న యాకయ్య, బబ్బూరి రవి, యాదగిరి, లక్ష్మయ్య, తదితరులున్నారు.

## టీబీ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్..

మొదటి పేజీ తరువాయి


ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఈ నెల 7వ తేదీన ఆదిలాబాద్, కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట్, వనపర్తి జిల్లాల్లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ 9 జిల్లాల్లో టీబీ రిస్క్ ఉన్న ప్రజలను గుర్తించి, టెస్టులు చేసేందుకు 26 మొబైల్ టీబీ టెస్టింగ్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని వాహనాల్లోనూ డిజిటల్ ఎక్స్-రే మిషన్లు, సీబీ నాట్ మిషన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు.



## సాయి హై స్కూల్లో సైన్స్ ఫెయిర్

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు
- అబ్బురపర్చిన అద్భుతమైన నమూనాలు

పటాన్ చెరు,విశాలభారతి




చిట్టి బుర్రలకు పదును పెట్టారు.. అద్భుతమైన ఆవిష్కరణలను రూపొందించి అబ్బురపరిచారు. అమీన్ పూర్ పట్టణ పరిధిలోని సాయి హై స్కూల్ పాఠశాల యాజమాన్యం శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. ఈ ప్రదర్శనలు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ఆవిష్కరణలు, నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ అంశాల్లో రూపొందించిన నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జీవన శ్రేణులు జీవజాలం ఎలా పుడుతుంది, అది ఎలా ఎదుగుతుందని చూపిస్తూ ప్రతిమ తయారు చేశారు. కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే సాంకేతికతను గుర్తించి విద్యార్థులు ఒక విజ్ఞాన ప్రదర్శన చేశారు. ఇందులో సైక్లింగ్ మరియు పునర్నిర్యోగం సాంకేతికతను చూపించారు. రెస్పిరేటరీ సిస్టం, డ్రగ్స్, స్మోకింగ్, గుట్కా లాంటి చెడు పదార్థాలు తీసుకుంటే లంగ్స్ కు ఎంత ప్రమాదమో విద్యార్థులు రూపొందించిన నమూనాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా సాయి హై స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ.. యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ ఫెయిర్లో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు, ఆవిష్కరణలు విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకట్టుకున్నాయని చెప్పారు. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పరిశోధనాల్లో ఉత్సాహంగా వ్యవహరిస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## గీతంలో విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక కోలాహలం

- మూడు రోజుల నృత్య, సంగీత ప్రదర్శనలకు విశేష ఆదరణ
- చప్పట్లతో మార్మోగిన సభా ప్రాంగణం

పటాన్ చెరు,విశాలభారతి





గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మూడు రోజుల పాటు (డిసెంబర్ 18 నుంచి 20 వరకు) సాగిన సాంస్కృతిక కోలాహలం అసాధారణ కళాకారులు, మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన ప్రేక్షకులను ఒకచోట చేర్చింది. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని లలిత, ప్రదర్శన కళల (ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవం ఆహూతులను విస్మయగొల్పడమే కాకుండా, కరతాళ ధ్వనులతో సభా ప్రాంగణం మార్మోగిపోయేలా చేసింది. మరో లోకంలోకి వెళ్లొచ్చిన అద్వితీయ అనుభూతి కలిగిందని, చెప్పడానికి మాటలు రావడం లేదనే వీక్షకుల స్పందనే, ఈ కార్యక్రమం విజయవంతానికి నిదర్శనం. ప్రముఖ గాయని శివాని మనోహరమైన కర్ణాటక సంగీత కచేరీతో శ్రీకారం చుట్టుకున్న ఈ ఉత్సవం, చంద్రకాంత్ మృదంగం, వాసు వయోలిన్ సహకారం మరింత జనాదరణకు దోహదపడింది. శాస్త్రీయ కృతిల యొక్క ఆహ్లాదకరమైన సమ్మేళనం ప్రేక్షకులను ఆకర్షించింది. శివాని శ్రావ్య స్వరం ప్రేక్షకుల మదిని దోచి, ఉత్సవ స్థాయిని పెంచింది. ఆ తరువాత, అక్షయ జనార్ధన్ భరతనాట్య ప్రదర్శన ఉర్రూతలూగించింది. అలరిప్పు, తోడి పదవర్ణం, సఖి హే అష్టపదిలో తన మనోహరమైన ప్రదర్శనతో అక్షయ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ ప్రారంభించారు. ఇక రెండవ రోజు ప్రదర్శనలు ఆహూతుల హృదయాలను రసడోలికల్లో ముంచెత్తి, ఓ అనిర్వచనీయమైన అనుభూతికి లోనుచేశాయి. డాక్టర్ మైథిలి సుశీల్ మరాట్ మోహినియాట్టంలోని ఘట్టాలైన యమునాష్టకం, హరివరాసనం, హిందీ గజల్ ప్రేక్షకులను భావోద్వేగానికి లోనుచేసి, మంత్రముగ్ధులను చేశాయి. దీని తరువాత, సరస్వతీ స్తుతి, తరంగం, హారతితో కూడిన డాక్టర్ వై. లలిత సింధూరి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఆమె డైనమిక్ వ్యక్తీకరణలు, శక్తివంతమైన ఫుట్‌వర్క్ ప్రేక్షకులను విస్మయానికి గురిచేసి, కరతాళ ధ్వనులు మిన్నంటాయి. వీటన్నింటికీ తలమానికంగా నిలిచిన, డాక్టర్ అన్వేష మహంత మరుపురాని సత్త్రియ ప్రదర్శనతో ఈ మూడు రోజుల ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. డాక్టర్ మహంత తన నాటకీయ కథనం, నృత్య, అభినయ సమ్మేళనంతో సత్యభామ, కృష్ణుని కథలను విశేషమైన గాంభీర్యంతో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దీనిని తిలకించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, కళాకారుడి ప్రమేయం తనను ఎంతగానో కదిలించిందని, ఆ ప్రదర్శన తనను మరో ప్రపంచానికి తీసుకెళ్లిందని వ్యాఖ్యానించారు. ఈ ఉత్సవాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలిత సింధూరి ఆలోచనాత్మకంగా నిర్వహించారు. దీనికి అదే విభాగం అధ్యాపకులు వైష్ణవి, డాక్టర్ మైథిలి, అంజు అరవింద్ సహకారం అందించారు. గీతం ఫెస్టివల్ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ మనదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పడమే గాక, ఇలాంటి మరో కార్యక్రమం కోసం ప్రేక్షకులు ఎదురు చూసేలా చేసిందనడంలో అతిశయోక్తి లేదు.




## పటాన్ చెరులో అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్టు

- మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- సుమారు ఒక కోటి విలువ గల 1కిలో ఎండిఎంఏ డ్రగ్ సీజ్
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్

పటాన్ చెరు,విశాలభారతి

హైదరాబాద్ లో డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసి కోటి రూపాయల విలువైన వెయ్యి గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. శనివారం పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఎస్పీ రూపేష్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో స్థానిక పోలీసులకు, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు.. పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. విచారణలో మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబె అనే ఇద్దరు వ్యక్తులు నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్ చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత ఎండిఎంఏ డ్రగ్స్ ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జెమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఢిల్లీలో గ్రాముకి వేయి రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాదులో 4 వేల నుండి 5 వేల రూపాయలకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ తయారు, రవాణా, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్యూరో (8712656777) నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య, డీఎస్పీలు శ్రీధర్, రవీందర్ రెడ్డి, సీతారాం, సీఐలు వినాయక్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అనధికార కట్టడాలపై కొరడా ఝులిపించిన మున్సిపల్ అధికారులు

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:




అబ్దుల్లాపూర్ మెట్టు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో శనివారం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలను మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో మున్సిపల్ అధికారులు శనివారం సీజ్ చేశారు. అక్రమ కట్టడాలు చేపడుతున్న వారికి అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణదారులు పనులు ఆపకపోవడంతో అధికారులు ఆయనిర్మానాలను సీజ్ చేసి తొలగించారు.పెద్ద అంబర్పేట్ గ్రామం సర్వేనెంబర్ 230,231 లో గల శ్యాంసుందర్ రెడ్డి షెడ్, సోనాలిక ట్రాక్టర్స్ గోడౌన్, అదే సర్వే నంబర్లో గల శ్రీనివాసరావు షెడ్, కుంట్లూరు గ్రామం లోని సర్వేనెంబర్ 240 లో గల బద్దం జంగారెడ్డి గోడౌన్, గౌరెల్లి గ్రామంలో గల సర్వేనెంబర్ 191 లోపల పురం స్వర్ణలత బిల్డింగ్, ఇతర అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లావైద్య శాఖ అధికారి

- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా అధికారి గోపాల్ రావు

వాజేడు, విశాలభారతి:

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు సందర్శించారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఫీల్డ్ స్టాప్ ఆశ వర్కర్లతో సమావేశాన్ని నిర్వహించారు. శీతాకాలం వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు చలికాలంలో షెటర్స్ శరీరం నిండా దుస్తులు ధరించే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ప్రసవించిన తల్లి బిడ్డను పరీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు . వైద్యాధికారి మనోహర్ హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్, మధుకర్, యెహిత, గ్యానస, హెల్త్ సూపర్వైజర్స్. వెంకటరమణ. కోటిరెడ్డి, వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

నేరేడుచర్ల, విశాలభారతి:

పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారతరత్న,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అగౌరపరిచే విధంగా మాట్లాడి, అంబేద్కర్ దేవుడా, దేవుడిని కొలవండి అంబేద్కర్ గురించి మాట్లాడవద్దు అంటూ మనువాద భావజాలంతో అగ్రకుల ఆధిపత్య ధోరణిలో మాట్లాడతారని, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేసిన ప్రజా ప్రతినిధులు ఉన్న నిండు పార్లమెంట్లో మాట్లాడిన తీరుపై రాజ్యాంగ ఉల్లంఘన కేసు నమోదు చేసి,వెంటనే కేంద్ర మంత్రివర్గము నుండి ఆయనను బర్త్ రఫ్ చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందని,ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి అనగంటి మీనయ్య,రైతు సంఘం నాయకులు పాతూరు శ్రీనివాసరావు, కెవిపిఎస్ మండల నాయకులు కోదాటి సైదులు, బరిగల సైదులు,సిద్ధపంగా రాములు, వజ్రపు వెంకటేశ్వర్లు, చలసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి పైపులైన్లు త్వరగా పూర్తి చెయ్యాలి

నాచారం, విశాలభారతి:

నాచారం సాయి నగర్ లో కలుషిత నీటి సమస్యపై సుమారు 20 రోజులుగా ఇక్కడ ప్రజలు మంచినీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై అధికారులకు ఫిర్యాదు చేయగా సుమారు 6 ప్రాంతాలలో రోడ్డు తవ్వి పొల్యూషన్ చెక్ చేయడం జరిగింది అయినను ఎక్కడ దొరకలేదు చివరగా సమస్యను గుర్తించడం జరిగింది అయినను ఉన్న మంచినీటి పైపులైన్లు చాలా కిందకి ఉండడంతో ఈ సమస్య మళ్లీ పునరావృతం అవుతుందని కాలనీవాసులు కొత్త పైప్ లైన్ వేయాలని కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేకర్ ను కోరడం జరిగింది.తప్పకుండా పైప్లైన్ వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ జలమండలి మేనేజర్ సిరాజ్ కట్ట బుచ్చన్న గౌడ్ విట్టల్ యాదవ్ కాలనీవాసులు మధు రావూఫ్ పాల్గొన్నారు



## ప్రభుత్వ భూమిని ప్రజలకు ఇవ్వాలి

నేరేడుచర్ల, విశాలభారతి:

మండలంలో పత్తేపురం గ్రామ రెవిన్యూ శివారులోని ఈ క్రింది సర్వేనెంబర్ 94,95,96,97,98 నందు లో గల ప్రభుత్వ భూమి మరియు ఎన్ఎస్పి ఆధీనంలోని భూమిని కొందరు ఆక్రమించి, చేపల చెరువు తొవ్వి వ్యాపారం చేసినారు. మరల కోళ్ల ఫారం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. కావున అట్టి ప్రభుత్వ భూమిని సర్వే చేసి, హద్దు రాళ్ళు నిర్ణయించి, ఆ గ్రామంలోని భూమి లేని మాదిగ,మాదిగ ఉప కులాల,బిసి,ఓసిల్లోని నిజమైన అర్హత గల ప్రజలకు పంచి వ్యవసాయ భూమిగా ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య,జిల్లా నాయకులు యడవెల్లి చంద్రయ్య, మంద కాంతయ్య,చిలకరాజు నాగరాజు, ఇంజమూరి రాజేష్,తక్కెళ్ళ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

ఆదివారం,
22.12.2024
హైదరాబాద్





# సంగీతంలో రఫీయే నాకు స్ఫూర్తి

ప్రముఖ దివంగత నేపథ్య గాయకుడు మహమ్మద్ రఫీ సంగీతంలో తనకు తండ్రి లాంటివారని అంటున్నారు ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు సోనూ నిగమ్. ఈ నెల 24న మహమ్మద్ రఫీ శతజయంతి వేడుకలు ముంబయిలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనూ మాట్లాడుతూ..“లెజండరీ గాయకుడు రఫీతో నేను ఎప్పుడూ పోల్చుకోవాలనుకోలేదు. ఎందుకంటే ఆయన నాకు సంగీతంలో తండ్రి లాంటి వారు. తండ్రి ఎప్పడూ కుమారుడి కంటే మెరుగ్గానే ఉంటారు. ఆయన గుణాన్ని నాలో నింపుకోవడానికి ఎంత ప్రయత్నించిన సాధ్యం కాలేదు. ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి కారణం ఆయనే. చిన్నప్పటి నుంచే నా తల్లిదండ్రులు రఫీ పాటలను అనుసరించేలా ప్రోత్సహించారు. విషాద గీతాలు, హైపిచ్, క్లాసికల్ పాటలు పాడడంలో ఆయనే నాకు స్ఫూర్తి. ముంబయిలో ఆయన శతజయంతి వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయన పాటలతో కచేరి నిర్వహించి నా గురువుకు నివాళులర్పించే అవకాశం రావడం సంతోషంగా ఉంది” అని అన్నారు.



# ‘భూత్ బంగ్లా’లోకి టబు?



బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్ ‘భూత్ బంగ్లా’లోకి సీనియర్ నాయిక టబు అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అక్షయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రియదర్శన్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ మొదలుపెట్టినట్లు తెలిపింది చిత్రబృందం. తాజాగా ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. “హెరాఫేరి’లో చివరిసారిగా ప్రియదర్శన్, అక్షయ్‌తో కలిసి పనిచేసింది టబు. ఇప్పడీ హారర్ కామెడీ స్క్రిప్ట్‌ను ఇష్టపడిందామె. దర్శకుడు సృష్టించిన ఓ క్రేజీ ప్రపంచంలో అడుగుపెట్టడానికి చాలా ఉత్సాహంగా ఉంది. త్వరలో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను మొదలు పెట్టనుంది టబు” అని అక్షయ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ‘భూత్ బంగ్లా’ను ఒక ప్రత్యేకమైన హారర్ కామెడీ ఫ్రాంచైజీగా తీర్చిదిద్దాలని చిత్రబృందం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. పరేశ్ రావేల్, వామికా గబ్బీ తదితరులు నటిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 2న విడుదల కానుంది.

# ఆశ్చర్యపరిచే పాత్రతో..

‘ఓదెల 2’తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది తమన్నా. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అశోక్ తేజ తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది టీమ్ వర్క్స్, మధు క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వశిష్ఠ ఎన్.సింహ, హెబ్బా పటేల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శనివారం తమన్నా పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఆమె కొత్త లుక్‌ను విడుదల చేశారు. అందులో తను నాగసాధు గెటప్‌లో పుర్రెలపై నడిచొస్తూ ఆసక్తికరంగా కనిపించింది. “ఓదెల రైల్వే స్టేషన్’కు కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమిది. హారర్, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న యాక్షన్ థ్రిల్లర్‌గా ఉంటుంది. తమన్నా పాత్ర అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది” అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: ఎస్.సౌందర్ రాజన్.





# నవంబర్‌లోనూ ప్రభాస్, సమంత నెం.1

ప్రముఖ సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ఆర్‌మాక్స్ సంస్థ ప్రతి నెల మోస్ట్ పాపులర్ సెలబ్రెటీ, మోస్ట్ పాపులర్ మూవీ.. ఇలా వివిధ కేటగిరీల్లో టాప్ 10 జాబితాను విడుదల చేస్తూ ఉంటుంది. ఎన్నో కేటగిరీల్లో ఈ సంస్థ టాప్ 10 జాబితాను విడుదల చేసినా ఎక్కువ శాతం మంది మాత్రం హీరోల్లో టాప్ 10, హీరోయిన్స్ లో టాప్ 10, సినిమాల్లో టాప్ 10 కేటగిరీల్లో ఏం ఉంది, ఎవరు ఉన్నారు అనే విషయాలను చూసేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ప్రతి నెలలోనూ సోషల్ మీడియా ద్వారా ఈ వివరాలను వెల్లడించే ఆర్‌మాక్స్ సంస్థ నవంబర్ నెలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో హీరోయిన్స్ టాప్ 10 జాబితాలో సమంత నెం.1 స్థానంలో ఉంది. గత మూడు నెలలుగా ఆమె సిటాడెల్ కి సంబంధించిన హడావిడితో బిజీగా ఉంది. అందుకే ఆమె గురించి సోషల్ మీడియాలో ప్రతి రోజూ వేల సంఖ్యలో ట్వీట్స్ పడుతూ ఉంటాయి. అందుకే ఆమెకు ఏకంగా మూడు నెలలుగా నెం.1 స్థానం దక్కింది. నవంబర్ నెలలోనూ సమంత నెం.1 స్థానంలో ఉండటం ఆమె ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్ ఇచ్చే విషయం. ఇక హీరోల టాప్ 10 జాబితాలోనూ వరుసగా మూడు నెలల పాటు ప్రభాస్ నెం.1 స్థానంలో ఉండటం మనం చూడవచ్చు. బాలీవుడ్ స్టార్స్ ను సైతం పక్కకు నెట్టి ప్రభాస్ ఈ చోటు సొంతం చేసుకున్నారు.హీరోయిన్స్ జాబితాలో సమంత నెం.1 స్థానంలో ఉండగా నెం.2 స్థానంను బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ దక్కించుకున్నారు. మూడో స్థానంలో నయనతార నిలిచింది. ధనుష్ తో వివాదం కారణంగా ఆమె గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ జరిగింది. ఇక నాల్గవ స్థానంలో అమరన్ స్టార్ సాయి పల్లవి నిలిచింది. ఆమె గురించి సినిమా విడుదల అయినప్పటి నుంచి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా దీపికా పదుకునే, త్రిష, కాజల్, రష్మిక, శ్రద్ధా కపూర్, కత్రినా కైఫ్‌లు నిలిచారు. ఈ జాబితాలో సౌత్ హీరోయిన్స్ పలువురు ఉండటం విశేషం.హీరోల టాప్ 10 జాబితాలో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకుని బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్ నెం.1 స్థానంలో ఉండగా తమిళ్ సూపర్ స్టార్, రాజకీయాల్లో అడుగు పెట్టి చర్చనీయాంశంగా మారిన విజయ్ నెం.2 స్థానంలో ఉన్నారు. పుష్ప 2 సినిమా కారణంగా అల్లు అర్జున్ నెం. 3 స్థానంలో ఉన్నాడు. ఆయన సినిమా ప్రమోషన్స్ కోసం దేశం మొత్తం తిరగడం వల్ల నవంబర్‌లో ఎక్కువగా వార్తల్లో నిలిచాడు. బాలీవుడ్ బాద్ షారుఖ్ ఖాన్ 4వ స్థానంలో నిలిస్తే దేవర స్టార్ ఎన్టీఆర్ 5వ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత స్థానాల్లో అజిత్, మహేష్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు. ఈ జాబితాలో ఏకంగా 8 మంది సౌత్ స్టార్స్ ఉండటం విశేషం. అందులోనూ ఐదుగురు టాలీవుడ్ స్టార్స్ ఉండటం ఇక్కడ ప్రత్యేకం.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.